విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 09, ఏప్రిల్ 2023

పెరిగిన పశుగ్రాసం ధర

విశాలాంధ్ర - చాగలమర్రి : పశుగ్రాసం ధరలు మండిపోతున్నాయి. ఎండు గడ్డిని కొనే స్తోమత లేక రైతులు పశువులను అమ్ముకుంటున్నారు. బోర్ల కింద రబీలో సాగు చేసిన ట్రాక్టర్ వరిగడ్డి రూ.12 వేలు నుంచి రూ.15 వేలు వరకు పలుకుతోంది. కొందరు రైతులు పండించిన వరి గడ్డిని ఇతర ప్రాంతాలకు ట్రాక్టర్ రూ.15వేలకు విక్రయిస్తున్నారు. పశుగ్రాసం లేకపోవడంతో పాల దిగుబడి కూడా తగ్గుతుందని పాడి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి పశుగ్రాస కేంద్రాలు ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు.

రాష్ట్రంలో చెత్త ప్రభుత్వం నడుస్తోంది

విశాలాంధ్ర - మిడుతూరు : రాష్ట్రంలో చెత్త ప్రభుత్వం అధికారంలో ఉందని

చెత్తపై పన్నువేసిన చెత్త ప్రభుత్వం నడుస్తుందని మిడుతూరు మండల టీడీపీ కన్వీనర్ కాతా రమేష్ రెడ్డి ఎద్దేవ చేశారు. శనివారం నంద్యాల టీడీపీ పార్లమెంట్ ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి, నంద్యాల తెదేపా పార్లమెంట్ అధ్యక్షుడు గౌరు వెంకటరెడ్డి ఆదేశాల మేరకు ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమంలో భాగంగా మిద్తూరు మండల కన్వీనర్ కాతా రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో మిద్తూరు ,కడుమూరు,తిమ్మాపురం, బైరాపురం జలకనూరు చెరుకుచెర్ల, చౌట్కూరు తదితర గ్రామాలలో సుధాకర్ రెడ్డి,మహేశ్వర్ రెడ్డి, షాఖర్ వలి, గోకారి, సంజన,తదితరులను కలిసి ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమం గురించి వివరించి త్వరగా పూర్తిచేయాలని టీడీపీ నాయకులు సూచించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్షల కోట్ల అప్పు చేసిన ఆ నిధులతో అభివృద్ధి చేసింది మాత్రం శూన్యమన్నారు . రాష్ట్రంలో ల్యాండ్ మాఫీ డ్రగ్స్ మాఫియా పెరిగిపోయిందని ఆయన మండిపడ్డారు రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తెదేపా అధికారులకు రావడం ఖాయం అన్నారు. రాష్ట్ర ఎస్సి సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ జయసూర్య, జిల్లా తెలుగు యువత నాయకులు మద్దిలేటి, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ రాష్ట్ర కార్యదర్శిని అరెస్ట్ అప్రజాస్వామికం

విశాలాంధ్ర - జూపాడు బంగ్లా : కడప పశుసంవర్ధక శాఖలో పనిచేస్తున్న డాక్టర్ అచ్చన్న మృతి పై పలు అనుమానాలు కుటుంబ సభ్యులు వ్యక్తం చేస్తున్నారని డాక్టర్ అచ్చన్న మృతిపై సిట్టింగ్ జడ్జిచే విచారణ జరిపించి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఐ నాయకులు రమేష్ బాబు తెలిపారు. కడపలో శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణని అక్రమంగా అరెస్టు చేయడం అప్రజా స్వామిక మన్నారు. శనివారం జూపాడుబంగ్లా లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, రాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులపై మైనార్టీలపై దాడులు పెరిగిపోయాయన్నారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను పక్కదారి పట్టించి వారి అభివృద్ధికి అన్యాయం చేస్తున్నారని వారు అన్నారు. రాష్ట్రంలో దళితులపై దాడులు అధికమయ్యాయని వాటిని అరికట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు నరసింహ, మధు తదితరులు పాల్గొన్నారు.

గుమ్మడికాయ పై ఏసు చిత్రం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ఈస్టర్ పండగను పురస్కరించుకొని ఆళ్లగడ్డ చిత్రకారుడు విజయ్ శనివారం గుమ్మడ కాయపై యేసు క్రీస్తు చిత్రాన్ని చిత్రీకరించాడు. ఏసుక్రీస్తు సిలువ మరణం చెందిన తర్వాత ఈస్టర్ సందర్భంగా ఏసుప్రభు మరల తిరిగి జన్మించారని ఈ సందర్భంగా విజయ్ గుమ్మడికాయపై గీసిన ఏసు చిత్రం ద్వారా తెలిపారు.

చెట్టును ఢీకొన్న ట్రాక్టర్

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : నంద్యాల జిల్లా ఆత్మకూరు మండలం కురుకుంద గ్రామానికి చెందిన షరీఫ్ అనే ట్రాక్టర్ డ్రైవర్ కు ప్రమాదంలో తీవ్ర గాయాలు అయ్యాయి. కురుకుంద గ్రామం నుండి ఏపీ 21 టిఏ 47 43 నెంబర్ గల ట్రాక్టర్లు ఇటుకలలోను వెలుగోడు తీసుకొని వెళ్లి వెలుగోడులో అన్లోడ్ చేసి తిరిగి వచ్చే ప్రయాణంలో రాత్రి సమయంలో బాపుఅనంతపురం గ్రామ సమీపంలో చెట్లను ఢీకొనడంతో చెట్టు విరిగిపడి డ్రైవర్‌కు తీవ్ర గాయాలైన సంఘటన శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. రాత్రి సమయంలో డ్యూటలో ఉన్న కొత్తపల్లి ఎస్సై ముబీనా తాజ్ గాయాలు అయినా ట్రాక్టర్ డ్రైవర్ షరీఫ్ ను ఆమె జీపులోనే తీసుకొని వచ్చి ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాల చేయించారు. ఎస్ఐవెంట హెూంగార్డు గౌస్ మొద్దీన్ చౌదరి ముగ్గురుకానిస్టేబుల్ ఉన్నారు.

కార్యకర్త మృతికి నివాళి

విశాలాంధ్ర - బనగానపల్లె : మండలం పరిధిలోని బత్తులూరుపాడు గ్రామానికి చెందిన కుమ్మితి శివరామిరెడ్డి కుమారుడు కృష్ణారెడ్డి (48సం:) అనారోగ్యం తో మరణించం జరిగింది. విషయం తెలిసిన బనగానపల్లి మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి వారి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించి,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మురళీమోహన్ రెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తే సహించం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డి బిజెపిలో చేరి కాంగ్రెస్ పార్టీని విమర్శించడం తగదని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి శంసుల్ హక్ అన్నారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కిరణ్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఎన్నో పదవులు అనుభవించి ఇప్పుడు ఆ పార్టీని విమర్శించడం ఎంతవరకు సబబు అన్నారు. కిరణ్‌కుమార్‌రెడ్డి తన ఆస్తుల్ని కాపాడుకోవాలని బిజెపిలో చేరారని, మునిగిపోయే పడవలో కాలు పెట్టారన్నారు. కాంగ్రెస్ పార్టీ సముద్రం లాంటిదన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి పార్టీ అధికారంలోకి రాకముందు ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చిందని, అధికారంలోకి వచ్చాక హామీలన్నింటినీ విస్మరించిందన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తామని, పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గిస్తామని, పోలవరం ప్రాజెక్టు పూర్తి చేస్తామని చెప్పిన హామీలు ఇంతవరకు జరగలేదని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధిస్తుందని తద్వారా రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారన్నారు. ప్రజలు కూడా కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలపాలన్నారు.

అక్రమ అరెస్టులను ఖండించండి

విశాలాంధ్ర - నంద్యాల : కడప పట్టణంలో డాక్టర్ అచ్చన్న హత్య కేసు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని, వారి కుటుంబానికి న్యాయం చేయా లని, దళిత మైనార్టీలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని కోరుతూ వామపక్ష, అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేపడితే ప్రభుత్వం అక్రమంగా అరెస్టుచేయడం దారుణమని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు ఖండించారు. దళిత మైనార్టీలపై దాడులు జరుగుతున్నా పట్టించుకోని ముఖ్యమంత్రిని ప్రజలే తరిమికొట్టే రోజు దగ్గరలో ఉన్నాయని రంగనాయుడు తెలిపారు. నంద్యాల సిపిఐ కార్యాలయం లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్ జగన్ ప్రభుత్వ హయాంలో దళితులు, మైనార్టీలు అభద్రతాభావంతో జీవిస్తున్న వారికి సరైన ధైర్యం చెప్పడం లో పూర్తిగా వైఫల్యం చెందిన అబ్దుల్ సలాం కుటుంబం దళిత డాక్టర్లు సుధా కర్, డాక్టర్ అనిత రాణి, డాక్టర్ అచ్చన్న అనంతపురం జిల్లాకు చెందిన షాహిదా, కాకినాడలో దళితున్ని చంపి ఇంటికి పార్సెల్ చేసినప్పుడు ప్రభుత్వం యంత్రాంగం ఏ మాత్రం పట్టించుకోక పోగా అధికార పార్టీ ఎమ్మెల్సీని పూలతో స్వాగతం పలకడం విచారకరమన్నారు. ఇలాంటి దాడులు పద్ద దోషులను కఠిన చర్యలు చేపట్టడంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నిర్లక్ష్యం వహిస్తూ నిస్సిగ్గుతో జగనన్నే మా భవిష్యత్తు అంటూ ప్రజలను మభ్య పెట్టడము విడ్డూరంగా ఉందని ఇలాంటి మోస పూరిత ప్రకటనలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి వారి యంత్రాంగానికి తగిన బుద్ధి చెప్పేందుకు ప్రజలు సంసిద్ధంగా ఉన్నారన్నారు. కడప పట్టణంలో అక్రమంగా అరెస్టు చేసిన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, కడప జిల్లా కార్యదర్శి చంద్ర, జిల్లా వామపక్ష ప్రతిపక్ష నాయకులను వెంటనే విడుదల చేయాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

ప్రచార యాత్రలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి చేసిన అన్యాయం, వివక్షపూరిత విధానాలు, ద్రోహా నికి వ్యతిరేకంగా పోరాడాలని, మతోన్మాదాన్ని నిలువరించడానికి అన్ని పార్టీలు ముందుకు రావాలని సీపీఐ తాలూకా కార్యదర్శి కె. శ్రీనివాసులు, సిపిఎం పార్టీ పట్టణ, మండల కార్యదర్శులు ఏ. రణధీర్, నరసింహా నాయక్ లు కోరారు. శనివారం పట్టణంలోని డాక్టర్ ఏ ధనుంజయ మీటింగ్ హాల్ నందు ప్రచార యాత్ర జయప్రదానికై సిపిఎం, సిపిఐ పార్టీ నాయకుల ముఖ్యుల సమావేశం రజాక్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్ర ప్రయోజనాల కోసం పోరాటం చేయాలి కానీ, రాజీ పడటం ద్వారా కాదన్నారు. కావున కేంద్ర బిజెపి ప్రభుత్వ దుర్మార్గ విధానాలపై సిపిఎం,సీపీఐ లు ఉమ్మడి ప్రచార బేరి కార్యక్రమం ఈనెల 14వ తేదీ నుంచి 30వ తేదీ వరకు ఆత్మకూరు పట్టణంలో, మండలంలో నిర్వహిస్తున్నాము. కావున బిజెపి ద్రోహానికి రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు సంఘటితమై పోరుకు సిద్ధం కావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు ఎం. రజాక్, డి.రామ్ నాయక్, సద్దాం హుసేన్, సి. వెంకటేశ్వర్లు, సిపిఐనాయకులు ప్రసాద్, అహమ్మద్ హుషన్, స్వాతి, వెంకట శివుడు, వలి, తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో ఎస్పీ

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల జిల్లా ఎస్పి రఘువీర్ రెడ్డి రంజాన్ ఇఫ్తార్ విందులలో పాల్గొని హిందూ ,ముస్లిం ఐక్యతను చాటుతూ మతసామరస్యానికి ప్రతీకగా నిలిచారు. కుబ్రా మస్జిద్, చౌక్ మస్జిద్‌లలోనే కాక పురాతన పోలీసు లైన్ మస్జిద్ లో ప్రముఖ న్యాయవాది వి. రామచంద్రరావు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో జిల్లా ఎస్పి రఘువీరారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ముస్లింల మన్ననలను పొందారు. ఈ కార్యక్రమంలో టీడిపి రాష్ట్ర కార్యదర్శి వి. రామచంద్రరావు, జమాఅతె ఇస్లామీ హింద్ నంద్యాల అధ్యక్షులు షేక్ అబ్దుల్ సమద్, ప్రజాస్వామ్య లౌకిక ఐక్యవేదిక కన్వీనర్ షేక్ ముహమ్మద్ అబులైస్, మస్జిద్ కమిటీ అధ్యక్షులు ఫకృద్దీన్ మాలి, ఖిద్మత్ సొసైటీ మేనేజర్ ముహమ్మద్ ఫయాజ్ విశ్రాంత కోర్టు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు చేపట్టిన ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. హిందూ ముస్లిం ఐక్యతకు ప్రతీకగా నంద్యాల నిలిచిందని, అన్ని పండుగలను కుల, మతాలకతీ తంగా చేసుకొని మతసామరస్యాన్ని చాటాలని కోరారు. రామచంద్రరావు మాట్లాడుతూ గత పదకొండేళ్ళుగా తన నివాసం దగ్గరలో ఉన్న పోలీస్ లైన్ మస్జిద్‌లో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ చేయిస్తున్నా నని అది తనకు ఎంతో తృప్తి ఇస్తుందని, ముస్లిం సోదరులు ఎంతో నిరాడంబ రంగా నిష్ఠతో ఉపవాసం ఉంటారన్నారు. సమద్ మాట్లాడుతూ ఎస్పి రఘువీర్ రెడ్డి, అడ్వకేట్ రామచంద్రరావు ఇఫ్తార్ విందులలో పాల్గొని మన దేశ లౌకిక ఔన్నత్యం చాటుతూ హిందూ ముస్లిం ఐక్యతకు ప్రతీకగా నిలిచారన్నారు. ఈ ఐక్యతా సందేశం భవిష్యత్ తరానికి వారసత్వంగా అందించే బాధ్యత అందరిదన్నారు.

ఎండలు మండుతున్నా పట్టించుకోని అధికారులు

విశాలాంధ్ర - నంద్యాల రూరల్ : ఎండలు భగభగ మండుతున్న సంబంధించిన అధికారులు నంద్యాల జిల్లా కేంద్రంలో చలువ పందిళ్ల ఏర్పాటులో నిర్లక్ష్యం చేస్తున్నారని మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి బెల్లం రాజకుమార్, నంద్యాల డివిజన్ కార్యదర్శి దేవదత్తు, ఇల్లూరి భూపాల్ లు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నంద్యాల జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ సిగ్నల్స్ దగ్గర మరియు ప్రభుత్వ కార్యాల దగ్గర చలువ పందిళ్లు ఏర్పాటు చేయాలని పత్రికల ద్వారా ప్రజలు కోరుతున్నా సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహించడం ఎంతవరకు సమంజసం అన్నారు. ముఖ్యంగా నంద్యాల ప్రజలు గాని ఆయా గ్రామాల ప్రజలు సొంత పనుల నిమిత్తం పట్టణానికి వస్తుంటారు. కాగా ట్రాఫిక్ సిగ్నల్స్ దగ్గర, ప్రభుత్వ కార్యాలయం దగ్గర పందిళ్లు ఏర్పాటు చేయకపోవడంతో ప్రజలు నానా అవస్థలు పడుతూ అనారోగ్యం పాలవుతున్నారాని అలాగే ద్విచక్ర వాహన దారులు ఎండలు తీవ్రత వల్ల ఇబ్బందులు పడుతున్నరన్నారు.

ఏపీయూడబ్ల్యూజే మహాసభలకు ఆహ్వానం

విశాలాంధ్ర - బనగానపల్లి: ఈనెల 12వ తేదీన నంద్యాల పట్టణంలోని ఆర్ కె ఫంక్షన్ హాల్ జరిగే నంద్యాల జిల్లా ఏపీయూడబ్ల్యూజే యూనియన్ మహాసభలకు బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి విశిష్ట అతిథిగా హాజరవ్వాలని నంద్యాల ఏపీయూడబ్ల్యూజే యూనియన్ నాయకులు ఉస్మాన్ భాష, శ్యాంసుందర్ లాల్, మహబూబ్ బాషా, చలం బాబు, మధు బాబు శనివారం సాయంత్రం టీడిపి కార్యాలయంలో బీసీ జనార్దన్ రెడ్డిని కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో బనగానపల్లె విశాలాంధ్ర రిపోర్టర్ గుండం హరికృష్ణ రెడ్డి, వార్త రూలర్ సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఫరూక్‌కు ఇఫ్తార్ విందు

విశాలాంధ్ర - నంద్యాల : పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా నంద్యాల నియోజకవర్గంలో గత 10సంవత్సరాల నుండి టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, ఎమ్మెల్సీ ఎన్ఎండి ఫరూక్ ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేస్తున్నారు. ఈ సందర్భంగా టిడిపి నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ఆధ్వర్యంలో నంద్యాల పట్టణంలోని ప్రతి మస్జిద్ కు ఇఫ్తార్ విందులు పంపడం జరుగుతుందని, నేటికి దాదాపు నియోజకవర్గంలోని 73మస్జిద్‌లకు పంపించడం జరిగిందని, నంద్యాల మండల పరిధిలోని పలు గ్రామాలకు ఇఫ్తార్ విందులు పంపడం జరిగిందని ఫిరోజ్ తెలిపారు. రంజాన్ మాసం సందర్భంగా ఉపవాసం ఉన్నవారికి ఇఫ్తార్ విందులు ఇవ్వడం పుణ్యకార్యంగా భావిస్తారు. గత కొన్ని సంవత్సరాలుగా ఇఫ్తార్ విందులు మసీదులకు పంపుతున్నట్లు తెలిపారు. ఆర్గనైజర్లుగా షాకీర్,అక్బర్‌బాషా,సైలాబ్, ఐటిడిపి అలీ వ్యవహరించారు.

భక్తులకు మజ్జిగ పంపిణీ

విశాలాంధ్ర - చాగలమర్రి : మండలం లోని గొడెగనూరు గ్రామంలో టిడిపి నాయకులు శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో స్వాతి వేడుకల్లో భాగంగా నరసింహస్వామి భక్తులకు శనివారం మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కర్నూలు, నంద్యాల, కడప జిల్లాల నుంచి ఆహెూబిళం వెళ్లే నరసింహస్వామి భక్తులకు మజ్జిగను పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు రామచంద్రారెడ్డి, లింగారెడ్డి, రామసుబ్బయ్య, జమాల్, చంటివీరయ్య, లక్ష్మీనారాయణ రెడ్డి,రమేష్, నరసింహుడు పాల్గొన్నారు.

గంజాయి అడ్డాగా ఆంధ్రప్రదేశ్

విశాలాంధ్ర - శిరివెళ్ల : అన్నపూర్ణగా పేరుగాంచిన ఆంధ్రప్రదేశ్‌లో గంజాయి సాగు గతంలో ఎన్నడూ లేని విధంగా అధికం అయ్యిందని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ అన్నారు. మండల కేంద్రంలోని 14వ వార్డులో శనివారం రాష్ట్రానికి ఇదేం ఖర్మ అనే కార్యక్రమాన్ని మండల టీడీపి కన్వీనర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి యామ గుర్రప్ప ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర మాజీ మంత్రివర్యులు , ఆళ్లగడ్డ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ భూమా అఖిల ప్రియ ప్రారంభించి గడప గడపకు వెళ్లి ప్రజల నుండి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో 4 ఏళ్ల నుండి వైసీపీ పాలన లో గంజాయి, సాగు పెరిగిందని అందుకు నమోదైన పోలీస్ కేసులే నిదర్శనమన్నారు. రెగ్యులర్‌గా వస్తున్న పెన్షన్ తీసివేసి, అర్హత వున్నా కొత్త పెన్షన్ మంజూరు చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు.ఆళ్ళగడ్డ మున్సిపాలిటీ లో తప్పుల తడకగా హౌస్ టాక్సులు వేసి ప్రజలను నిలువుదోపిడీ చేశారని విమర్శించారు.భూ కబ్జాలు, లాండ్ మాఫియా, ఇసుక మాఫియా, రాష్ట్రంలో నిరుద్యోగులు పెరుతున్నా రన్నారు. నిత్యవసర సరుకుల ధరలు అమాంతం పెంచేసి పేదవారి కడుపు కొడుతున్నారనీవిమర్శించారు. మొన్న కురిసిన అకాల వర్షాల వల్ల నియోజక వర్గంలో నీ పలు మండలాల్లో మొక్కజొన్న, మినుము వేసిన రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని కానీ ఒక వర్గం వారికే వైసీపీ ప్రభుత్వం న్యాయం చేస్తూ, అనగారిన వర్గాలకు, బీసీ వర్గాలకు తీవ్ర అన్యాయం చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. ఈ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పి మళ్ళీ చంద్రబాబునాయుడును గెలిపించుకునీ మన రాష్ట్రాన్ని అరాచక పాలన నుండి కాపాడుకోవాలన్నారు.శిరివెళ్ల లోని పలు వార్డులో పలు చోట్ల డ్రైనేజీ కాలువలు కూడా తీయలేని స్థితిలో స్థానిక ఎమ్మెల్యే , అధికారులు, వైకాపా ప్రభుత్వం ఉందని ఆరోపించారు పవిత్ర రంజాన్ మాసం లో ముస్లిం మైనారిటీలకు తెలుగుదేశం హయాంలో రంజాన్ తోఫా ప్రతి పేదవాడికి అందించామని మరియు దుల్హన్ పథకం అమలు చేశామని, కానీ ఒక్క ఛాన్స్ అని సీఎం అయిన జగన్ మోహన్ రెడ్డి పేద ప్రజలను ఇబ్బందులు పెట్టడమే కాకుండా అధిక ధరలతో రాష్ట్రాన్ని మొత్తం దోచుకుంటున్నా రన్నారు. ఎంపీటీసీలు యామా శ్రీనివాసులు, జయ రామిరెడ్డి,నాయకులు రామ, పి పి లింగమయ్య, శీలం లక్ష్మి ప్రసాద్, సర్పంచ్ భూమా వేణుగోపాల్ రెడ్డి, తెలుగు యువత అబుబకర్ సిద్ధిక్ బి.ఏం.డి రఫీ, మండల టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య తీర్చిన చల్లా

విశాలాంధ్ర - అవుకు : మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో తాగునీటి సమస్య ఉందని గత పర్యటనలో ప్రజల ద్వారా తెలుసుకున్న స్వర్గీయ ఎమ్మెల్సీ చల్లా రామకృష్ణారెడ్డి పెద్ద కుమారుడు వైసీపీ నాయకుడు చల్లా విగ్నేశ్వర్ రెడ్డి తన సొంత నిధులతో తాగునీటి సమస్యను పరిష్కరించారు. ఉప్పలపాడు గ్రామంలో కోటా వీధిలో తాగునీటి సమస్యకు ఇబ్బందులు ఉన్నయన్న విషయం తెలుసుకున్న చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి తన సొంత నిధులతో చల్లా సూర్యప్రకాశ్‌రెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా బోరు ఏర్పాటు చేసి పైపులైను మరియు విద్యుత్ మోటార్‌ను ఏర్పాటు చేశారు. విద్యుత్ మోటార్‌ను ప్రారంభించేందుకు గ్రామానికి విచ్చేసిన చల్లా సూర్యప్రకాశ్ రెడ్డి, చల్లా విగ్నేశ్వర్ రెడ్డిలకు గ్రామ ప్రజలు మేల తాళాలతో ఘన స్వాగతం పలికారు.మంచినీటి పైపులైనుకు సంబంధించిన బోరును మోటార్స్ స్విచ్ ఆన్ చేసి మంచి నిర్ణయం విడుదల చేశారు. ఎన్నో రోజులుగా ఉన్న మంచినీటి సమస్యను అడిగిన వెంటనే తమ గ్రామంలో సొంత నిధులతో బోరు వేసి పైపులైన్లు మోటార్ సమకూర్చిన చల్లా సూర్య ప్రకాష్‌రెడ్డికి, చల్లా విగ్నేశ్వర్ రెడ్డికి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

పరీక్షా కేంద్రాల పరిశీలన

విశాలాంధ్ర - బేతంచెర్ల రూరల్ : పదో తరగతి పరీక్షా కేంద్రాలను తహశీల్దార్ నరేంద్రనాథ్ రెడ్డి శనివారం పరిశీలించారు.పరీక్షా కేంద్రం

లోకి వెళ్లిన తహశీల్దార్,విద్యార్థులు పరీక్షలు ఎలా రాస్తున్నారు,ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అంటూ వారి బాగోగులు తెలుసుకున్నారు. పట్టణంలో ఉన్న సుమేధా,తదితర కేంద్రాలను పరిశీలించిన అనంతరం తహశీల్దార్ నరేంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఆహ్లాదకరమైన వాతావరణం లో పరీక్షలు రాస్తున్నారని, విద్యార్థులు పరీక్షలు రాసే సమయంలో అనారోగ్యంతో ఇబ్బంది పడితే అవసరమైన వైద్య సిబ్బంది, మంచి నీటి సౌకర్యం వంటి మౌళిక వసతుల విషయంలో రాజీ లేకుండా చూడాలని, ఎలాంటి కాపీయింగ్‌కు పాల్పడకుండా గట్టి చర్యలు తీసుకోవాలని చీఫ్ ఇన్విజిలేటర్ను ఆదేశించామని తహశీల్దార్ తెలిపారు. ఇక పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి భద్రతా వైఫల్యాలను చోటు చేసుకోకుండా సీఐ ప్రియతమ రెడ్డి గట్టి చర్యలు చేపట్టారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : కుల మత ప్రాంతాలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందిస్తున్నట్లు బనగానపల్లి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని ఇటిక్యాల గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వైకాపా నాయకులు కార్యకర్తలు అభిమానులు ఆయనకు ఘన స్వాగతం పడతారు. అనంతరం గ్రామంలోని ఇంటికి వెళ్లి ప్రజా సంక్షేమ పథకాలు అమలు, ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, అభివృద్ధి కి ప్రభుత్వం పాటుపడుతుందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నో ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ దేశంలోనే ఆదర్శంగా సీఎంగా నిలిచారన్నారు. అర్హులై ఉండి సంక్షేమ పథకాలు అందని వారు తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి గ్రామ ప్రజలకు ఇబ్బందులు పడకుండాసేవలను అందిస్తున్నామని తెలిపారు. వైకాపా మండల కన్వీనర్ అంబటి గురివి రెడ్డి, వైకాపా నాయకులు శేఖర్ రెడ్డి,సత్యనారాయణ రెడ్డి, ఎస్వి నారాయణరెడ్డి, గురువిరెడ్డి, కుమార్, చంద్ర శేఖర్ రెడ్డి, ఓబులేసు, ఈశ్వర్ రెడ్డి, అధికారులు తహసిల్దార్ ధోని ఆల్ఫ్రెడ్, ఎంపీడీవో సుబ్బరాజు,పంచాయతీకార్యదర్శిరాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు

సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి

విశాలాంధ్ర - అవుకు : అంగన్వాడీ వర్కర్లు, మధ్యాహ్న భోజన పథకం స్కీం వర్కర్లకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి అని ఏఐటియుసి నంద్యాల జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ శివ బాలకృష్ణ అన్నారు. ఏఐటియుసి అవుకు మండలం అధ్యక్షులు నాగాంజనేయులు అధ్యక్ష తన అవుకు పట్టణంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా నాయకులు శివ బాలకృష్ణ, సంజీవులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ఏఐటియుసి జనరల్ బాడీ సమావేశం ఈనెల 11వ తేదీన రామకృష్ణ డిగ్రీ కళాశాలలోని వివేకానంద ఆడిటోరియంలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశానికి ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఓబులేసు, ఉపాధ్యక్షులు మునెప్ప, సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రంగనాయుడు హాజరవుతారని అన్నారు.ఏఐటియుసి ఆశ,అంగన్వాడి, మధ్యాహ్న భోజన కార్మికులు, ఆటో వర్కర్స్, హాస్పిటల్ వర్కర్స్ అందరూ పాల్గొని విజయ వంతం చేయాలని అన్నారు. మండల కార్యదర్శి బాల హుసేని, నాయకులు కార్తీక్,బండి వెంకటేశ్వర్లు, బాలు నాయక్, డీలర్ హుసేని,బండి శివ, ఇబ్రహీం, శేఖర్ పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందుకు బీసీ ఆహ్వానం

విశాలాంధ్ర - బనగానపల్లె : మాజీ శాసనసభ్యులు బీసీ జనార్దన్ రెడ్డి ముస్లిం సోదరులకు ఆదివారం సాయంత్రం ఇఫ్తార్ విందు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. శనివారం ఉదయం పట్టణంలోని మసీదులలో గౌరవ మౌజన్, పెస్మాలకు దుస్తులు పంపిణీ చేసి ఇఫ్తార్ విందు స్వీకరించాలని ఆహ్వానించారు.బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ ముస్లిం సోదరులు పవిత్ర మాసం రంజాన్ ఉపవాస దీక్షలు పాటిస్తూ సహనం ,సమయస్ఫూర్తి ,ఆచరణలో రంజాన్ యొక్క ఔన్నత్యాన్ని లేని వాడికి ఆకలి బాధ ఎలా ఉంటుందో ప్రతి ఒక్కరికి తెలియజేసే విధంగా ఆనాడు మహమ్మద్ ప్రవక్త గారు మార్గ నిర్దేశం చేసినారని ఈనాటి కూడా వారి మాటలు శిరోధార్యం తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ ఉప సర్పంచ్ బురా నుద్దీన్, పట్టణ అధ్యక్షుడు ఖాసిం బాబు, యువ నాయకుడు కాట్రెడ్డి మల్లికార్జున్ రెడ్డి, వార్డు మెంబర్లు వెల్కమ్ ఆల్తాఫ్, అత్తర్ కలం, రాయలసీమ సలాం,కాటుక కరిముల్లా, కార్పెంటర్‌షబ్బీర్, హర్షద్, పిపి మురళీమోహన్ రెడ్డి పాల్గొన్నారు.

BRUNDAVAN B.Ed. COLLEGE (BBAK)
ABUDYA COLONY, ALLAGADDA NANDYALA (Dt) 518543.
MOBILE NO. 9441580669

ADMISSION NOTIFICATION FOR CATEGORY A & B SEATS
Applications are invited for the Eligible Candidates into 2 years B.Ed Course for the Academic Year 2022-23 under Cat - A & B seats in all Methodologies.

CAT -A :64, EWS :10, CAT-B : 25 Seats-Total Intake - 100

Application form can be downloaded from college website: www.brundavan.com or directly collect from college office. Filled in applications along with copies of relevant certificates should be submitted in college office in person/online between 10 am to 5pm on any working day or by post on or before **10.04.2023** Selection of candidates will be made as per Government / APSCHE guideliness, Andhra Pradesh.

TARAKARAM B.Ed.COLLEGE (TBNK)
NEAR CHAPIREVULA ROAD, NANDYAL (Dt) 518502.
MOBILE NO. 9440013841

ADMISSION NOTIFICATION FOR CATEGORY A & B SEATS
Applications are invited for the Eligible Candidates into 2 years B.Ed Course for the Academic Year 2022-23 under Cat - A & B seats in all Methodologies.

CAT-A :63,EWS-10, CAT-B : 25 Seats - Total Intake - 100

Application form can be downloaded from college website: www.tarakaram.com or directly collect from college office. Filled in applications along with copies of relevant certificates should be submitted in college office in person/online between 10 am to 5pm on any working day or by post on or before **10-04-2023** Selection of candidates will be made as per Government / APSCHE guideliness, Andhra Pradesh.

SECRETARY & CORRESPONDENT

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 09, ఏప్రిల్ 2023

మెగా జాబ్ మేళా విజయవంతం

విశాలాంధ్ర - కోడుమూరు : కోడుమూరు నియోజకవర్గంలోని గూడూరు, బెలగల్,కర్నూల్ రూరల్ మండలాలలోని నిరుద్యోగ యువతీ-యువకులకు ఉపాధి కల్పించే దిశగా నియోజకవర్గ వైసిపి నాయకులు సంధ్య విక్రమ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వైయస్సార్ జగనన్న మెగా జాబ్ మేళా కార్యక్రమం విజయవంతమైంది. శనివారంపట్టణంలోని స్థానిక స్నేహ వినాయక కళ్యాణ మండపంలో వైసిపి నాయకులు సంధ్య విక్రమ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వైయస్సార్ జగనన్న మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి చేతులమీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కోట్ల హర్ష మాట్లాడుతూ దేశంలోనే ఆదర్శంగా మన రాష్ట్రంలో సచివాలయ వ్యవస్థ ద్వారా లక్షలాది మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించిన ఘనత కేవలం ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు.ఈ జాబ్ మేళాలో దాదాపుగా 40పేరుమోసిన వివిధ కంపెనీలలో సుమారు వందల మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించ దం జరిగిందన్నారు.నిరుద్యోగ యువతీ-యువకుల పట్ల తనవంతు బాధ్యతగా సంధ్య విక్రమ్ కు మార్ మెగా జాబ్ మేళా కార్యక్రమం నిర్వహించడం ఎంతో హర్షించదగ్గ విషయమన్నారు. భవిష్యత్తులో ఇటు వంటి మంచి కార్యక్ర మాలు మరిన్ని నిర్వహించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. జాబ్ మేళాలో భాగంగా ఆయా కంపెనీలలో ఉద్యోగాలకు ఎంపికైన యువతీ - యువకులకు కోట్ల హర్షవర్ధన్ రెడ్డి నియామక పత్రాలను అందజేశారు. స్థానిక వైసిపి నాయ కులు జడ్పిటిసి రఘునాథరెడ్డి,ఉపసర్పంచ్ మాదులు, చనుగోండ్ల ప్రతాపరెడ్డి, ఈశ్వరరెడ్డి, కరెంటు మల్లారెడ్డి, ప్రవీణ్ కుమార్,రమేష్ నాయుడు,లింగన్న, వార్డు సభ్యులు ఆకుల రవీంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక నిరంకుశ పాలనపై ప్రచార పాదయాత్రను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు టౌన్ : కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక నిరంకుశ పాలనపై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఐ,సిపిఎం జాతీయ సమితి పిలుపుమేరకు భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఈ నెల 14 నుండి 30తేదీ వరకు సిపిఐ,సిపిఎం ఆధ్వర్యంలో ప్రచార పాదయాత్రను చేపట్టడం జరుగుతుందని అంబేద్కర్ జయంతి రోజున ప్రారంభ ప్రచార సభను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య పిలుపునిచ్చారు. అనంతరం ఏఐటీయూసీ నియోజవర్గ సమావేశాన్ని ఎమ్మిగనూరు పట్టణ సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ఏఐటీయూసీ తాలూకా అధ్యక్షుడు వీరేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం2 కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తామని,అదేవిధంగా సిస్ బ్యాంకులో ఉన్న 70లక్షల కోట్ల రూపాయల నల్లధనాన్ని తీసుకొచ్చి ప్రతి కుటుంబానికి 15 లక్షలు అకౌంట్లో వేస్తానని నమ్మబలికి,నిత్యవసర ధరలు తగ్గిస్తామని, ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హెూదా,విభజన హామీలు అమలు,పోలవరం జాతీయ ప్రాజెక్టు సత్వరమే పూర్తి చేయడానికి నిధులు కేటాయిస్తామని చెప్పి అనేక హామీలు ఇచ్చి ప్రజల ద్వారా ఓట్లు వేయించుకుని గద్దెక్కిన బిజెపి ప్రభుత్వం పది సంవత్సరాలైనా విదేశాల్లో దాగి ఉన్న నల్లధనాన్ని నరేంద్ర మోడీ కనీసం 10పైసలు అయిన వెనక తీసుకురాలేక పోయారని, పైగా భారతదేశ సంపద మొత్తం కూడా దోపిడి దారులకు అప్పజెప్పడం జరుగుతుందని బిజెపి ప్రభుత్వాన్ని తప్పుడు హామీలతో ప్రజలు మోసం చేయడం జరుగుతుందని, రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వానికి వైసిపి ప్రభుత్వం వత్తాసు పలుకుతూ సిగ్గుచేటని, వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలో కనీసం ఒక పరిశ్రమను కూడా ఏర్పాటు చేయలేదని, ఒక తాగునీటి సాగునీటి ప్రాజెక్టు కూడా నిర్మించలేదని,కడప జిల్లా ఉక్కు పరిశ్రమల ఏర్పాటు చేయలేదని, కర్నూలు జిల్లా సాగునీటి తాగునీటి ప్రాజెక్టుల వేదవతి ప్రాజెక్ట్, గుండ్రేవుల ప్రాజెక్ట్, ఆర్డిఎస్ కుడి కాలువ నిర్మాణానికి కనీసం పీడికుడు మట్టి కూడా వెయ్యలేని పరిస్థితిలో రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ఉందని కాబట్టి వీటి వైఫలలపై సిపిఐ,సిపిఎం ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైపల్లెలను ప్రజలకు తెలియజేయడానికిచేపట్టే పాదయాత్రలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్. మునేప్ప మాట్లాడుతూ 137మేడే ఆవిర్భావ దినోత్సవం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని, అందుకు ఏఐటీయూసీ శ్రేణులు పెద్ద ఎత్తున సిద్ధం కావాలని ఈ సందర్భంగా కార్యకర్తలకు పిలుపునివ్వడం జరిగింది. అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ కార్మిక హక్కులను కాలరాస్తూ, కార్మికులు పోరాటాల ద్వారా సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ విభజించడం చాలా దుర్మార్గమని వారు తెలిపారు. విశాఖ ఉక్కు పరిశ్రమను తక్షణమే ప్రైవేటీకరణ ఉపసంహరించుకోవాలని లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళన కొనసాగిస్తామని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పంపనగౌడ్, సిపిఐ పట్టణ కార్యదర్శి జి.రంగన్న, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి సమీయుల్లా, మహిళా సమాఖ్య పట్టణ ఏఐటీయూసీ తాలూకా కార్యదర్శి బాలరాజు,ఏఐటీయూసీ వర్కింగ్ ప్రెసిడెంట్ సత్తన్న,తిమ్మా గురుడు,మహిళా సమాఖ్య పట్టణ కార్యదర్శి యు.వీరమ్మ, శారద, గోపమ్మ,సిపిఐ నందవరం,ఎమ్మిగనూరు,గోనిగండ్ల, మండలాల కార్యదర్శిలు బీటీ చిన్నన్న,నాగప్ప, గిడ్డయ్య, సిపిఐ సీనియర్ నాయకులు బజారి,కెసి జబ్బర్,దాదావలి,కాజా, మరియు ఏఐటీయూసీ నాయకులు వీరేషు, నారాయణ,శంకర్, రామాంజనేయులు, నాయుడు,ఎల్లప్ప,శివ, వీరితోపాటు 60 మంది పాల్గొనడం జరిగింది.

2024లో వైసీపీ గెలవాలి

విశాలాంధ్ర - సి.బెళగల్ : వైయస్ జగన్మోహన్ రెడ్డి పైన నే మానమ్మకం మా విశ్వాసం అని అందువలననే 2024లో కూడా జగనన్నకే ఓట్లు వేసి మళ్లీ సీఎం చేసుకుంటామని ముడుమాల గ్రామ ప్రజలు అన్నట్లు ముడుమాల గ్రామ సచివాలయ కన్వీనర్ ఎన్ జగదీశ్వర్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని ముడుమాల గ్రామంలో జగనన్నే మా భవిష్యత్తు మా నమ్మకం నువ్వే జగనన్న అనే కార్యక్రమంలో భాగంగా గ్రామ సచివాలయ కన్వీనర్ జగదీశ్వర్ రెడ్డి గ్రామ వాలంటరీ తో కలిసి ఇంటింటికి వెళ్లి జగనన్న ప్రవేశపెట్టిన పథకాలను వివరించి వారితో మాట్లాడి ప్రతి ఇంటికి స్టిక్కర్ అతికించారు.జగనన్నే మా విశ్వాసం మా నమ్మకం

విశాలాంధ్ర - హొళగుంద : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజలకు జగనన్నే మా విశ్వాసం మా నమ్మకం కలిగేలా చేశాడని సచివాలయ కన్వీనర్ మెలిగిరి అన్నారు .వందవాగాలిలో శనివారం జగనన్న మా నమ్మకం స్టిక్కర్లు వాల్పోస్టర్లను ఇంటింటికి వెళ్లి అతికించి ప్రజలకు వివరించారు. వచ్చే ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా జగన్‌ని చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం వారి సోదరుల సహాయంతో గ్రామంలో అనేక కార్యక్రమాలు సంక్షేమ పథకాలు కొరిసాగాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకుడు జయన్న, సింగల్ విండో చైర్మన్ మల్లికార్జున, సచివాలయ కన్వీనర్లు, గృహసారతులు, గ్రామ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

కాజోల్ అగర్వాల్ గెస్ట్‌గా సూపర్ క్వీన్ 2

విశాలాంధ్ర - కర్నూలు : జీవితంలో విజేతలై నిలిచి ప్రేక్షకుల మనుస్సులో తమకంటూ ఒకస్థానం సంపాధించుకున్న 10 మంది నటీమణులతో సూపర్‌క్వీన్ అనే రియాలిటీ షోను ప్రారంభించింది. ఏప్రిల్ 09న మధ్యాహ్నం 12గంటలకు టాలీవుడ్ చందమామ కాజోల్ అగర్వాల్ చేతుల మీదుగా ఘనంగా ప్రారంభం కానుంది. సూపర్‌క్వీన్ -2 ఏప్రిల్ 16నుండి ప్రతి ఆదివారం ఉదయం 11 గంటలకు మీ జీ తెలతుగు లో ఈ సీజన్‌లో విద్యుత్‌ల్లేఖ రామన్ లిఖిత మూర్తి , మౌనిక యాదవ్, ఎస్తర్, ప్రియాంక, సుస్మీత, పవిత్ర ,ప్రశాంతి, సుహాసిని, వంటి బుల్లితెర నటీమణులతో పాటు తన డ్యాన్స్ అభిమానులను సంపాధిం చుకున్న కండక్టర్ ఝున్సీ కిరీటం కోసం పోటీ పడనుంది.

గుక్కెడు నీటి కష్టాలు తీరడం లేదు

విశాలాంధ్ర - గోనెగండ్ల : గోనెగండ్ల మేజర్ గ్రామ పంచాయితి పరిధిలో వేసవి ముంచుకొస్తున్న కొద్దీ నీటి కష్టాలు రోజు రోజుకు పెరుగుతుంటే ప్రజలు పడుతున్న నీటి కష్టాలను పరిష్కరించేది మరచిపోయి మా నమ్మకం మా భవిష్యత్తు అంటూ పోస్టర్లు అంటించడం హాస్యాస్పదంగా వుందని జనసేన పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ మీడియా ఇంచార్జి గానిగ బాషా పేర్కొన్నారు, డిగ్రీలు చేతపట్టుకొని ఉద్యోగాలు లేవనే నమ్మకం నిరుద్యోగులకు ప్రభుత్వం ఎప్పుడో కల్పించిందని, రెక్కల కష్టాన్ని నమ్ముకొని ఉన్నత చదువులను చదివించిన తల్లిదండ్రులకు అండగా వుండి ప్రశాంతమైన భవిష్యత్తు ఇవ్వలేని పట్టభద్రులు ఎందరో ఇప్పటికి పెద్దల కష్టంపైనే ఆధారపడి జీవిస్తుంటే వైఎస్సార్ సీపీ ప్రభుత్వం మాత్రం ఎవరికి నమ్మకం కలిగిస్తోందో ఎవరి తలరాతలు మార్చివేసి బంగారు భవిష్యత్తు వేస్తుందో అర్థం కావడం లేదన్నారు, పోస్టర్ల పేరుతో ప్రచార ఆర్భాటాలు చేసే ముందు ఒక్కసారి ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై దృష్టి సారించి పరిష్కారం చేసేలా కృషిచేయాలన్నారు, నాయకులపై ప్రజలకు నిజమైన నమ్మకం కలిగి రాబోయే ఎన్నికల్లో ప్రజలే మంచి భవిష్యత్తు ఇసా రన్నారు, ఎన్నో ఏళ్లుగా ప్రజలను నీటి కష్టాలు పట్టిపిడిస్తుం దని చివరికి నీటి విషయంలో కూడా రాజకీయాలు చేయడం దారుణం అన్నారు.

సుబ్బరాయుని సన్నిధిలో ప్రముఖులు

విశాలాంధ్ర - పాణ్యం : మండల పరిధిలోని ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసిన ప్రముఖ శైవ క్షేత్రం వల్లి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి సన్నిధిలో ఎల్.వి రమణమూర్తి అడిషనల్ జాయింట్ డైరెక్టర్ ఇరిగేషన్ విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ విజయవాడ కుటుంబ సమేతంగా స్వామివారి సన్నిధిలో పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయ అర్చకులు నారాయణ స్వామి, సురేష్ స్వామి, కిట్టయ్య స్వామి,ఆలయ సిబ్బంది ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికి స్వామివారికి అభిషేకములు,ప్రత్యేక పూజలు,అర్చనలు నిర్వహించడం జరిగింది. అనంతరం ఆలయ మండపంలో వారిని శాలువాతో ఘనంగా సన్మానించి స్వామివారి తీర్థ ప్రసాదములు అందజేయడం జరిగింది. వారి వెంట కర్నూలు విజిలెన్స్ డిఇ ఇరిగేషన్ గుణకర్ రెడ్డి, రామచంద్రుడు,పోలీసులు రఫీ తదితరులు పాల్గొన్నారలు.

5వ విడతలో 1,427 మొబైల్ ఫోన్లు రికవరీ

విశాలాంధ్ర - కర్నూలు క్రైమ్ : ఇప్పటివరకుమొత్తం 7,154 (విలువ రూ. 16 కోట్ల 05 లక్షలు) పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను ఇతర రాష్ట్రాలు, జిల్లాల నుండి రికవరి చేసి భాధితులకు అందజేశామని జిల్లా ఎస్పీ సిద్ధార్థ కౌన్సిల్ అన్నారు. శనివారం ఐదవ విడతలో రికవరీ చేసిన 1,427 మొబైల్స్ (రూ. 4 కోట్ల 05 లక్షలు) మొబైల్ రికవరీ అనేది భారత దేశంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాత్రమే జరుగుతుండడం విశేషం అని కర్నూలు జిల్లా పోలీసులు 6 నెలల్లో 7వేల 154 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే కర్నూలు జిల్లా మొదటి స్థానంలో నిలిచిందన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో " మొబైల్ రికవరీ మేళా " కార్యక్రమం నిర్వహించారు. 5 వ విడతలో దేశంలోనే కాకుండా సౌది అరేబియా నుండి కూడా మొబైల్ ఫోనులను రికవరీ బాధితులైన నంద్యాల జిల్లాకు చెందిన బి. చంద్రశేఖర్ రెడ్డి, ఆళ్ళగడ్డకు చెందిన సుబ్బి రామి రెడ్డికి జిల్లా ఎస్పీ శ్రీ సిద్ధార్థ్ కౌశల్ ఐపియస్ అందజేయడం చాలా సంతోషంగా ఉందని ఎస్పీ తెలిపారు.ఈ సారి కూడా ఒరిస్సా, ఉత్తర ప్రదేశ్, కేరళ, మహారాష్ట్ర, తమిళనాడు, కర్నాటక, బీహార్, రాజస్థాన్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి కూడా బాధితులకు 408 ఫోన్లను రికవరీ చేసి ఇవ్వడంతో ఆనందం వ్యక్తం చేసిన బాధితులు.

రాజకీయ కుట్రపూరిత బదిలీ రద్దు చేయాలి

విశాలాంధ్ర- డోన్ : ప్రభుత్వ హాస్పిటల్ లో పేద గర్భిణీ స్త్రీలకు నిత్యం అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్యం అందిస్తున్నటువంటి డాక్టర్ సుంకన్న గారి బదిలీని రద్దు చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు రణత్ యాదవ్, డోన్ మండల సహాయ కార్యదర్శి రంగస్వామి, డోన్ కన్వీనర్ దివాకర్ అన్నారు. శనివారం డోన్ సిపిఐ నక్కీ రామన్న భవన్ లో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డోన్ ప్రభుత్వ హాస్పిటల్లో గతంలో గైనకాలజిస్ట్ డాక్టర్ లేని సందర్భంలో, ప్రైవేట్ హాస్పిటల్లో సిజరింగ్ చేయించుకోవాలంటే 30000 నుండి 40000 రూపాయలు ఖర్చు అయ్యేదన్నారు.ఇన్ని డబ్బులు కట్టలేక పేద ప్రజలు కష్టాలు ఎదుర్కొనే సమయంలో దేవుని లాగా సి బెళగల్ నుండి డోన్ ప్రభుత్వ హాస్పిటల్ కి బదిలీ అయినా గైనకాలజిస్ట్ డాక్టర్ సుంకన్న నిత్యం గర్భిణీ స్త్రీలకు అందుబాటులో ఉండి వారికి మెరుగైన వైద్యం అందించారన్నారు. డోన్ లో ఉన్నటువంటి ప్రైవేట్ నర్సింగ్ హెూమ్ లు బోసిపోయాయి అని ప్రైవేట్ నర్సింగ్ హెూమ్ ల యజమాన్యంలాభాలకు గండి పడిందని ఓర్వలేక స్థానిక పాలకులకు జిల్లా వైద్యున్నతాధికారులకు భారీ ఎత్తున ముడుపులు సమర్పించు కొని డాక్టర్ సుంకన్నని బదిలీ చేయించారని ఆరోపించారు. డాక్టర్ సుంకన్న బదిలీ రద్దు చేయకుంటే ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

సంబరాన్నంటిన వసంతోత్సవం

విశాలాంధ్ర - ఆస్పరి : మండల పరిధిలోనే చిన్నహెూతూరులో శ్రీ సిద్ధ రామేశ్వర స్వామి ఉత్సవాల ముగింపు సందర్భంగా శనివారం వసంతోత్సవం సంబరాన్నంటింది. ఈ ఉత్సవాన్ని తిలకించడానికి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. ఉదయం స్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. అనంతరం ఆది దంపతులు కళ్యాణోత్సవం కనుల పండుగ జరిగింది. పెళ్లి కుమార్తె పార్వతి దేవిని పరమేశ్వరుడికి అప్పగించే కార్యక్రమాన్ని గ్రామ పెద్దలు నిర్వహించడం విశేషం. పార్వతీదేవి అలిగి వెళ్ళగా బుజ్జగించి తీసుకురావడానికి వెళ్లిన వారి పైన పార్వతి దేవీ వర్గీయులు ఉండ్రాళ్ళను విసిరారు. వారిపై నీరు చెల్లి శాంతింప చేసి మేళా తాళాలతో ఊరేగింపుగా ఆలయానికి తీసుకువచ్చి ప్రత్యేక పూజలు చేశారు.

తన్నుల కోసం ఎగబడ్డ భక్తులు..... ఉత్సవాల్లో భాగంగా తన్నులు కోసం ఆలయం బయట గ్రామస్తులు, భక్తులు, పెద్దలు నిరీక్షించారు. వంశపార్యపర్యంగా నిర్వహిస్తున్న చిన్నహెూతూరుకు చెందిన పూజారి వీరభద్రస్వామి ఆలయంలో నుంచి త్రిశూలం చేతబట్టి, తలపైన పాత్రను పెట్టుకొని వేగంగా పరుగులు తీసుకుంటూ శంభో శంకర అంటూ కనపడిన వారిని కాలితో తన్నారు. తన్నుల కోసం భక్తులు ఎగబడ్డారు. ఏటా జరిగే ఉత్సవాల్లో భాగంగా దీనిని నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని గ్రామస్తులు తెలిపారు. ఇలా చేస్తే కోరిన కోర్కెలు తీరుతాయని భక్తుల నమ్మకం.

ఊరంతా గులాబీమయం.... కొన్నేళ్ళ క్రితమే గ్రామంలో 5 చోట్ల సిద్ధ రామేశ్వర స్వామి జాతర ఉత్సవాలు ముగింపు సందర్భంగా వసంతోత్సవం కోసం గుంతలు ఏర్పాటు చేశారు. గుంతల్లో గులాబీ రంగు నీటిని ప్రత్యేకంగా కలిపి బిందెల్లో తీసుకొని మేళతాళాలతో తీసుకువచ్చి స్వామికి నైవేద్యంగా సమర్పించారు. పూజలు చేసిన అనంతరం ఆ బిందెలను బయటకు తీసుకువచ్చి ఆలయం బయట ఎవరిపై ఒకరు చల్లుకున్నారు. దీంతో వసంతోత్సవం మొదలయ్యింది. చిన్న, పెద్ద తేడా లేకుండా ఒకరిపై ఒకరు గులాబీ రంగు నీటిని చల్లుకుని సంబరాలు చేసుకున్నారు. దీంతో ఒక్కసారిగా గ్రామం గులాబి రంగుమంగా మారింది. అనంతరం ఉత్సవ మూర్తులను నందికోలు సేవతో వీధుల్లో తిరిగి దేవాలయానికి చేర్చారు. దీంతో ఉత్సవాలు ముగిశాయి. ఈ ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ వరప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త మంజునాథ్, సర్పంచ్ హరికృష్ణ, ఎంపిటిసి మౌనిక, బసవరాజు, మాజీ సర్పంచ్ వరదరాజులు, మధు, నేట్టప్ప, రిటైర్డ్ విఆర్ఓ వీరభద్ర గౌడ్, ఫీల్డ్ అసిస్టెంట్ మంజునాథ్, ఆర్ఎంపీ డాక్టర్ రుద్రప్ప, గ్రామ పెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

జగనన్నే మా భవిష్యత్తు మా నమ్మకం

విశాలాంధ్ర - చాగలమర్రి : ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందుతుండడంతోనే ప్రజలు మా నమ్మకం నువ్వే జగనన్న అంటున్నారని వైసిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి బాబూలాల్,మండల కన్వీనర్ కుమార్‌రెడ్డిలు అన్నారు . శనివారం చాగలమర్రి పట్టణం లోని 19వ వార్డు లో మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్నే మా నమ్మకం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు వారికి అందుతున్నాయా లేదా అని వారి ద్వారానే తెలుసుకుంటున్నామన్నారు ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కారం చేస్తామని ఆయన తెలిపారు జగనన్న ప్రభుత్వానికి అండగా ఉంటే మరిన్ని సంక్షేమ పథకాలను అమలు చేస్తారని ధీమా వ్యక్తం చేశారు కాలనీలో ఎలాంటి సమస్య ఉన్న తన దృష్టికి తీసుకొని రావాలని ఆయన కోరారు. తమకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఆయన హామీ ఇచ్చారు కార్యక్రమంలో మండల కో ఆప్షన్ నెంబర్ ఇబ్రహీం,మార్కెట్ యార్డు డైరెక్టర్ జాబీర్, ఎంపీటీసీ ఫయాజ్, వైసీపీ నాయకులు కిరణ్,మాబు పీరా, ముల్లా ఖాదర్ బాషా,అబ్దుల్, పెయింటర్ రఫీ,బ్రాందీన్, సయ్యద్ బాషా,మామూద్,రమణయ్య,క్రిష్ణంపల్లె మాబు,రమణయ్య,ౕ ఖ్షావలి, ఇబ్రహీం,సచివాలయ కన్వీనర్లు ,గృహ సారధులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

ఆత్మకూరు టౌన్ : 2వ వార్డులో... శ్రీశైలం శాసనసభ్యులు శిల్పా చక్రపాణి రెడ్డి ఆదేశాల మేరకు మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డులో మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ విజయ్ కుమార్, వరాల మాలిక్, పట్టణ అధ్యక్షులు ఎన్ఎస్ సయ్యద్ మీరు, జేసిఎస్ ఇంచార్జ్ సుల్తాన్, సచివాలయ కన్వీనర్లు మక్బుల్, గృహ సారధులు, వార్డు నాయకులు పాల్గొన్నారు. 19వ వార్డులో... పట్టణంలోని 19వ వార్డులో శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి ఆదేశాల మేరకు జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని ముమ్మరంగా కొనసాగిస్తున్న స్టేట్ కార్పొరేషన్ డైరెక్టర్ అంజాద్ అలీ, సచివాలయ కన్వీనర్ చంద్రశేఖర్, వార్డ్ కౌన్సిలర్ ముర్తుజా, గృహ సారుదులు, వాలంటీర్లు, నాయకులు పాల్గొన్నారు. 9వ వార్డులో... శ్రీశైలం శాసనసభ్యులు శిల్పా చక్రపాణి రెడ్డి ఆదేశాల మేరకు మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో టౌన్ జేసిఎస్ ఇంచార్జ్ సుల్తాన్, సచివాలయ కన్వీనర్లు ఇలియాస్, గృహ సారధులు, వార్డు వాలెంటీర్స్ పాల్గొన్నారు. 12వ వార్డులో...శ్రీశైలం శాసనసభ్యులు శిల్పా చక్రపాణి రెడ్డి ఆదేశా నుసారం మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులో మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న కౌన్సిలర్ రహిమాన్ సచివాలయ కన్వీనర్ వెంకటేశ్వర్ రెడ్డి, గృహసారుదులు, తదితరులు పాల్గొన్నారు.

స్నేహితునికి కుటుంబానికి ఆర్థికసాయం

విశాలాంధ్ర - దేవనకొండ : మిత్రుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఆయన కుటుంబానికి బాసటగా నిలవాలని మిత్రుల దృఢ సంకల్పం రూ.3లక్షల 33వేలు నగదు సహాయం అందించారు.గత నెలలో రామాంజనేయులు(35) అనే యువకుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో మృతునికి భార్య,ముగ్గురు చిన్న పిల్లలు మృతుడు పెట్రోల్ బంకులో పనిచేసేవారు.తోటి స్నేహితులు అందరూ కలిసి శనివారం మిత్రుని ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులకు రూ.3లక్షల 33వేల నగదు అందజేశారు.

మౌలిక సదుపాయాలు కల్పించాలి

విశాలాంధ్ర- పత్తికొండ: పత్తికొండ నియోజకవర్గంలోని ప్రభుత్వ ఆసుపత్రులలో మౌలిక సదుపాయాలు కల్పించాలని ఏఐవైఎఫ్ నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు పెద్దయ్య, హనుమేష్ లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులలో మౌలిక సదుపాయాలు లేక రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఆస్పత్రులలో కనీస వైద్య సదుపాయాలు అందుబాటులో లేవని పేర్కొన్నారు. నియోజకవర్గ కేంద్రమైన పత్తికొండ, తుగ్గలి, మద్దికేర, వెల్దుర్తి, క్రిష్ణగిరి ఆసుపత్రులలో వైద్యులు, మరియు వైద్య సిబ్బందిని పూర్తి స్థాయిలో నియమించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రులలో నెలకొన్న సమస్యలను పరిష్కరించకపోతే ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

సరైన స్థాయిలో విద్యాబోధన

విశాలాంధ్ర - పగిద్యాల : సరైన స్థాయిలో విద్యాబోధన కొనసాగించాలని అంశంపై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగిందని ఎంఈఓ సుభాన్ భాష తెలిపారు. శనివారం జిల్లా కోఆర్డినేటర్ శ్రీధర్ ఆధ్వర్యంలో రైట్ లెవెల్ విద్యాబోధన అంశంపై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశమునకు మండలంలోని సిఆర్పి లందరూ హాజరు కావడం జరిగిందని తెలిపారు.ఎండ్ లైన్ డేటా 100% ఎంట్రీ మరియు రి వెరిఫికేషన్ ఏ విధంగా చేయాలి అనే అంశంపై సూచనలు సలహాలు ఇవ్వడం జరిగిందని అన్నారు.

వైభవంగా స్వాతి వేడుకలు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : నల్లమల అరణ్యం లో వెలిసిన అహెూబిలం లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో స్వాతి వేడుకలు శనివారం వైభవంగా జరిగాయి. లక్ష్మీనరసింహస్వామి జన్మనక్షత్రమైన స్వాతిని పురస్కరించుకొని అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి కాలినడకన నల్లమల అరణ్యం లో వెలిసిన నవ నారసింహులను దర్శించుకున్నారు. ఎగువ దిగువ అహెూబిలం ఆలయాల్లో అర్చకులు వేకువజామునే ప్రత్యేక పూజలు నిర్వహించారు. దిగువ అహెూబిల ఆలయంలోని వేంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించిన అనంతరం కొలువు ఉంచి స్వామి, అమ్మవార్ల ఎదుట సుదర్శన హెూమం నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలాచార్యులు, అర్చక బృందం వేద మంత్రోచ్ఛారణల మధ్య స్వాతి సుదర్శన హెూమం నిర్వహించారు. పూర్ణాహుతి ముగియగానే హెూమం నుండి వెలువడిన కాటుకను, సుదర్శన కంకణాలను భక్తులకు అందజేశారు.ఎగువ అహెూబిలంలో స్వామి వారిని క్యూలైన్లలో వేచి ఉండి దర్శించుకున్నారు. ఆళ్లగడ్డ శాసనసభ్యులు గంగుల నాని, మాజీ శాసనమండలి విప్ గంగుల ప్రభాకర్ రెడ్డిలు స్వాతి నక్షత్రాన్ని పురస్కరించుకుని నవ నరసింహులను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

భక్తులకు అన్ని వసతులు కల్పిస్తాం

విశాలాంధ్ర - హొళగుంద : సాయిబాన్న దర్గా ఉత్సవానికి వచ్చే భక్తులకు అన్ని వసతులు కల్పిస్తామని గ్రామ కార్యదర్శి రాజశేఖర్ గౌడ్ శనివారం తెలిపారు. దర్గా ఆభరణాన్ని చదును చేసి పారిశుద్ధ సిబ్బందితో పనులు చేయించారు .ఉత్సవానికి వచ్చే భక్తుల కోసం రెండు మంచి నీటి ట్యాంక్‌ను ఏర్పాటు చేశామని విద్యుత్ సౌకర్యం పారిశుద్ధ్యం లోపించకుండా చర్యలు తీసుకుంటామని ఎల్ఎల్సీ కాలువ ఆధునీకరణ పనులు జరిగినందున మెట్లు లేవని ప్రజలు భక్తులు కాలువలు దిగవద్దని విజ్ఞప్తి చేశారు. భక్తులకు వసతులు కల్పించడానికి గ్రామ సర్పంచ్ చలవాది రంగమ్మ ,గ్రామ కార్యదర్శి రాజశేఖర్ గౌడ్, ఉప సర్పంచ్ వార్డు మెంబర్లు చర్యలు తీసుకున్నందుకు దర్గా నిర్వాహకులు పూజారులు భక్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో సర్పంచ్ తనయుడు పంపాపతి, కరూరు వీరన్న,పూజారికాలేసాం,షేక్షావలి, సిద్ధప్ప, రవికాంత్ తదితరులు పాల్గొన్నారు. ఎల్ఎల్సిడిఓ కాలువలో ఎవరూ దిగ వద్దంటూ గ్రామ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్ స్పీకర్ల ద్వారా ప్రచారం చేశారు.